



# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 16 నవంబర్ 2023 | పేజీలు: 10


## స్వాములకు అన్నదానం హర్షనీయంః మంత్రి



**సూర్యాపేట నవంబర్ 15 మనం ప్రతినిధిః** కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని మాలధారణ స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ ంలోని శబరి నగర్ ఆయ్యప్ప స్వామి దేవాలయం వెనుక ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమానికి ముఖ్య అథితిగా పాల్గోన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో నిష్టగా 41 రోజు స్వామి మాలను ధరించి భక్తి పారవశ్యంతో మెదిలటం హిందు సాంప్రదాయంలో ఎప్పటినుంచో వస్తున్న ఆచారమని అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తు వస్తున్న పార్టీ బిఆర్ఎస్ అని పేర్కోన్నారు. అయ్యప్ప స్వామి ఆశీర్వదాలు ప్రజలందరి పై ఉండాలని కోరారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని నారాయణ, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గండూరి ప్రకాశ్, మొరిశెట్టి శ్రీనివాస్, డా. ఊర రామ్మూర్తి, తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నికల బరిలో 92 మంది అభ్యర్థులు



- జిల్లా వ్యాప్తంగా 154 మంది నామినేషన్ దాఖలు
- తిరస్కణలు 30, ఉపసంహరణ 32 మంది సభ్యులు
- ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

**సూర్యాపేట నవంబర్ 15 మనం ప్రతినిధిః** జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 92 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవబోతున్నారని, కలెక్టర్ ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం నామినేషన్ ఉపసంహరణలో భాగంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో కలిపి 154 మంది అభ్యర్థులు నామినేషన్‌లను దాఖలు చేయడం జరిగిందని, ఇందులో32 మంది ఉపసంహరించుకోగా, మరో 30 మంది అభ్యర్థుల నామినేషన్‌లను తిరస్కరణలకు గురి అయినట్లు తెలిపారు. తమ నామినే షన్‌లను ఉపసంహరించుకుంటున్నట్లు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల అభ్యర్థులు తెలిపారు. మిగిలిన 92 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని పేర్కోన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల నిబంధన మేరకు త్వరలో గుర్తులను ప్రకటిస్తామని, అభ్యర్థులు ఎన్నికల ప్రచార సమయంలో నిబంధనలను తప్పకుండా పాటించాలని సూచించారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని గుర్తు చేశారు.

# పట్టు వీడిన... పటేల్...!

- అధిష్టానం దూతలుగా మల్లు రవి, రోహిత్ చౌదరి
- భవిష్యత్ భరోసా కల్పించి బుజ్జగించిన వైనం
- రాహుల్, ఖార్గే ల సమక్షంలో ఎంపిగా బరీలోకి దింపేందుకు హమీ
- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పని చేయాలని సూచన
- పార్టీని గౌరవించి విధేయుడిగా పోటీ నుంచి తప్పుకుంటున్న రమేష్‌రెడ్డి
- సోదరుడు రమేష్‌రెడ్డితో పాటు అనుచర వర్గంతో పేటలో పార్టీ జెండాను ఎగురవేస్తాంః మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి





**సూర్యాపేట నవంబర్ 15 మనం ప్రతినిధిః** ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీలో మిస్టరీ వీడింది.... హస్తం పార్టీ నుండి చివరి వరకు టికెట్ కోసం ఆశించి భంగపడ్డ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి..... గత 5 రోజులుగా ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి రెబల్‌గా బరిలోకి దిగి ప్రచారాన్ని నిర్వహించారు... ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రూపులకు చెక్ పెట్టాలనే ఉద్దేశ్యంతో రెబల్‌గా నిలబడిన రమేష్‌రెడ్డిని బుజ్జగించేందుకు ఆ పార్టీ ఆధిష్టానం మాజీ ఎంపి మల్లు రవి, సీనియర్ నాయకులు రోహిత్ చౌదరిని బుధవారం పట్టణంలోని పటేల్ నివాసానికి చేరుకొన్నారు. దీంతో ఆయన వర్గీయులు కొద్దిసేపు ఆధిష్టాన పెద్దలను వాదించి, రమేష్‌రెడ్డికి **మిగతా 2లో...**

## 21వ తేదీలోపు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేయాలి



**భువనగిరి, నవంబర్ 15 (మనం న్యూస్):** 21 వ తేదీ లోపు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం నాడు ఆయన జూమ్ మీటింగ్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, ఎ.ఇ.ఆర్.ఓ. లు, సెక్టార్ అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, మున్సిపల్ కమీషనర్లతో ఓటరు స్లిప్స్ పంపిణీ, వెబ్ కాస్టింగ్, సి-విజిల్ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ రేపటి నుండి 21 తేదీ లోపు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రతి వ్యక్తికి అందేలా చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఏరోజు ఎక్కడ ఎలా స్లిప్స్ పంపిణీ చేసేది వివరాల షెడ్యూలును వారికి తెలుపాలని, స్లిప్స్ తో పాటు ప్రతి ఇంటికి ఓటరు గైడ్ అందించాలని, అలాగే ప్రతి ఓటరుకు సి-విజిల్ యాప్ పై అవగాహన కలిగించే కరపత్రం అందించాలని, స్లిప్స్ పంపిణీలో సెక్టార్ **మిగతా 2లో...**

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది... 6గ్యారంటీ పథకాలు అమలు చేస్తుంది

- హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హుజూర్‌నగర్, నవంబర్ 15, మనం న్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన 100రోజులలో ప్రజలకిచ్చిన 6గ్యారంటీ పథకాలను అమలు చేస్తా మని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్థానిక కోర్టు భవన్‌లో న్యాయవా దులతో, సీపీఐ కార్యాల యంలో ఆ పార్టీ ముఖ్యులతో, వర్తక సంఘం భవనంలో టీడీపీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు **మిగతా 2లో...**

# రెండు చోట్ల నామినేషన్ విత్ డ్రా

- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తా
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య



**నల్లగొండ-నవంబర్ 15 (మనం న్యూస్)** నల్గొండ,తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా తాను వేసిన నామినేషన్లను బుధవారం ఉపసంహరించుకున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్నానని అన్నారు. తాను నకిరేకల్ టికెట్ ఆశించగా వేముల వీరేశంకు ఆ టికెట్ కేటాయించడంతో తుంగతుర్తి టికెట్ ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. తుంగతుర్తి టికెట్ కూడా తనకు దక్కకపోవడంతో నల్లగొండ, తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, టి పి సి సి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ పెద్దల **మిగతా 2లో...**

## అక్రమ దోపిడి, అగ్రకుల ఓటమి కోసం బిఎస్పీని గెలిపించండిః వట్టె

2లో

## మునుగోడు గడ్డ కాంగ్రెస్ అడ్డా

-కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- బిజెపి బిఆర్ఎస్ చేతగాని పార్టీలు

7లో

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..!

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు
- జోర్‌గా సాగున్న ఎన్నికల ప్రచారాలు

లోపలి పేజీల్లో ...

c m y k

## 21వ తేదీలోపు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

అధికారులు పర్యవేక్షణ చేయాలని, స్లిప్స్ పంపిణీలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని తెలిపారు. స్లిప్స్ పంపిణీపై ప్రతి రోజూ పంపిణీ చేసిన వివరాలను పోలింగ్ స్టేషన్, నియోజక వర్గం వారిగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. పంపిణీ కాని స్లిప్స్, సంబంధిత రశీదులు రిటర్నింగ్ అధికారికి అందచేయాలని సూచించారు. ఓటరు స్లిప్స్ పంపిణీ ప్రకారం ఎ.ఎస్.డి. లిస్ట్ తయారు చేయాలని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ సందర్శించినప్పుడు ఓటరు స్లిప్స్ పంపిణీపై పూర్తి సమాచారం తెలిపేలా మీ కార్యాచరణ ఉండాలని తెలిపారు. భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించి క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వెబ్ కాస్టింగ్ కోసం సిఇఓ కార్యాలయం నుండి వచ్చే ఏజన్సీ నిర్వాహకులతో కెమెరాల సెటప్ కోసం కావలసిన ఏర్పాట్ల వివరాలను 17 తేదీ లోపు సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కెమెరాలు ఏర్పాటు చేసినట్లు బూత్ లెవల్ అధికారి, లేదా సూపర్వైజరు సర్టిఫికెట్ ఇవ్వాలని, కెమెరాల ఏర్పాటు తరువాత అవి సురక్షితంగా ఉండేలా సంబంధిత హెడ్మాస్టర్లతో తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ ఏర్పాట్లు పక్కాగా ఉన్నట్లు ముందుగానే నిర్ధారించుకోవాలని, త్రి- పిన్ సాకెట్స్ తప్పసరిగా ఉండాలని, అలాగే పోలింగ్ కేంద్రాలలో వసతుల పట్ల ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని, సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులు ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్స్, వాలంటీర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కు ముందు రోజు 29 తేదీ నాడు పోలింగ్ కేంద్రాలకు వచ్చే పోలింగ్ సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని, పోలింగ్ రోజు ఉదయం మాక్ పోలింగ్ కోసం బూత్ లెవల్ ఏజెంట్లను రప్పించడానికి గాను కారోబార్, విఆర్ఎ తదితరులను ముందుగానే గుర్తించి వారికి ఐడి కార్డులు ఇవ్వాలని, వారి వివరాలను ప్రిసైడింగ్ అధికారులకు ముందుగానే ఇవ్వాలని సూచించారు. సువిధ అనుమతులను సకాలంలో ఇవ్వాలని, సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు ఉండాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు రేపు 16 వ తేదీన పోటీలో ఉన్న అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఎం.సి.సి. ఎన్నికల నియమ నిబంధనలను వివరించాలని, ఎలక్షన్ ఎక్స్పెండీచర్ రిజిష్టర్ల నిర్వహణ, ఖర్చులకు సంబంధించి రేట్ కార్డు ఇవ్వాలని, ఓటరు స్లిప్స్ పంపిణీ షెడ్యూలు ప్రోగ్రాం ఇవ్వాలని, సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగుల ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన రూట్ ప్లాన్ వివరించాలని, సువిధ ద్వారా పొందే అనుమతులను వివరించాలని, ఇందుకోసం చెక్ లిస్టుతో సిద్ధం కావాలని తెలియచేస్తూ, అభ్యర్థులకు లేదా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సి- విజిల్ యాప్ వారి మొబైల్స్ లో డౌన్ లోడ్ చేయించాలని, దానిని వినియోగించే పద్ధతులు వివరించాలని, వారితో సమావేశమైన మినిట్స్ పొందుపరచాలని సూచించారు. జూమ్ మీటింగులో కలెక్టరేటు కార్యాలయం నుండి జిల్లా అదనపు రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ. భాస్కరరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## రెండు చోట్ల నామినేషన్ విత్ డ్రా

(మొదటి పేజి తరువాయి)

సూచన మేరకు తాను రెండు చోట్ల వేసిన ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన ప్రాధాన్యత కల్పిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో తాను నామినేషన్ ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## సాయిబాబా ఆశ్రమంలో మహా అన్నదానం



**త్రిపురారం నవంబర్ 15 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రం లోని సాయిబాబా ఆశ్రమం నందు కార్తీక మాసం పురస్కరి ంచుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రెడ్డి దంపతులు ప్రారంభించారు కార్తీక మాసంలో 30 రోజులపాటు అన్నదానం కొనసాగుతుందని నిర్వాహకులు రాంబాబు తెలిపారు. అన్ని రకాల మాలలు వేసిన స్వాములు మధ్యాహ్నం భిక్ష సమయమున ఆశ్రమంలో బిక్ష చేయవచ్చునని వారు తెలిపారు.

# పట్టు వీడిన.... పటేల్.....!

(మొదటి పేజి తరువాయి)

అనుకూలంగా నినాదాలు చేశారు.... అనంతరం రమేష్‌రెడ్డితో సూమారు మూడు గంటల పాటు చర్చలు జరిపారు.....ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు సహకరించాలని కోరారు..... దీనిలో భాగంగా ఎమ్మెల్యే టికెట్‌ను ఆశించి భంగపడ్డ రమేష్‌రెడ్డికి ఆధిష్టానం నుండి బుజ్జగించేందుకు వచ్చిన దూతలు నల్లగొండ ఎంపిగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బరిలోకి దింపుతామని గట్టి హామి ఇచ్చారు..... అదే విధంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే, అధినేత రాహుల్ గాంధీలతో ఈనెల 17వ తేదిన జరిగే పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో స్వయంగా టికెట్‌ను ప్రకటిస్తామని ఖచ్చితహామీని ఇచ్చారు..... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన పరిస్థితులు ఉన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛందంగా నామినేషన్‌ను ఉపసంహరించుకోవాలని, సూచించారు.....

**పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తు పోటీ నుండి తప్పుకుంటున్నాః పటేల్**

గత 7 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రీయాశీలం గా ఉంటు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తువస్తున్నాని, తప్పకుండా ఈ సార్వత్రిక ఎన్నికల్లో సూర్యాపేట నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగేందుకు చివరి వరకు పోరాడా నని, మారిన పరిణామాల రీత్య అధిష్టానం టికెట్ కేటాయించకపోవడంతో నాతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంతో చింతించామని, కానీ కాంగ్రెస్ పార్టీ పెద్దలు మల్లు రవి, రోహిత్ చౌదరిలు అధిష్టానం నుండి వచ్చి తనతో చర్చించారని, తన రాజకీయ భవిష్యత్‌తో పాటు నన్ను న మ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు రాబోయే రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తుందనే నమ్మకంతో హస్తం పార్టీ విధేయుడిగా నిర్ణయాన్ని గౌరవిస్తు పోటీ నుండి తప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎంపి మల్లు రవి మాట్లాడుతూ...... పటేల్ రమేష్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి విధేయుడని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం పార్టీ నుండి బరిలోకి దింపి తామంత కలిసి రమేష్‌రెడ్డికి విజయం సాధించిపెడతామన్నారు.....

**సోదరుడు రమేష్‌రెడ్డితో కలిసి పేటలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాంః మాజీ మంత్రి రాంరెడ్డి**

మిత్రుడు, సోదరుడు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అధిష్టాన నిర్ణయాన్ని గౌరవిస్తు బరిలో నుంచి తప్పుకోవడంతో ఆయన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని మాజీ మంత్రి రాంరెడ్డి దామోద ర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవ ర్గంలో విజయం సాధించడమే లక్ష్యంగా పటేల్ రమేష్ రెడ్డి, ఆయన అనుచర వర్గంతో కలిసి అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఓడించేందుకు కలిసి పని చేస్తామని తెలిపారు. పార్టీలో రమేష్‌రెడ్డికి ఎప్పటికి సముచిత స్థానమే ఉంటుందన్నారు....

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట టౌన్ నవంబర్ 15 మనం న్యూస్:** భారత మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బాల్ భవన్‌లో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాల్ భవన్ సూపరిండెంట్ బండి రాధకృష్ణరెడ్డి మాట్లాడుతూ..... మాజీ ప్రధాని నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, భవిష్యత్ తీర్చిదిద్దేది వారేనని పిల్లలతో చాలా అభిమానంగా ఉండేవారని తెలిపారు. చిన్నారులు విద్యార్థి దశనుండే మంచి విద్యబుద్ధులు నేర్చుకుని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, నెహ్రూ లాంటి గొప్పగొప్ప వ్యక్తులను స్పూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు పలు అంశాలపై పోటీ పరీక్షలు నిర్వహించారు. అంతకు ముందు నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో స్పూర్తి క్లబ్ అధ్యక్షుడు బీరవోలు హేమారెడ్డి, రిటైర్డ్ అధ్యాపకుడు హమీద్ ఖాన్, భారత్ గ్యాస్ అధినేత ఇరిగి కోటేశ్వరీ, బాల్ భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, ఉమా, పద్మ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**తిరుమలగిరి, నవంబర్15(మనం న్యూస్):** తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, నాగారం సీఐ శివశంకర్, ఎస్ఐ ఐ. ప్రసాద్, తహసిల్దార్, సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది... 6గ్యారంటీ పథకాలు అమలు చేస్తుంది

(మొదటి పేజి తరువాయి)



ఇచ్చి హుజూర్‌నగర్‌లో తనను గెలిపించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే హుజూర్ నగర్ నియోజకవర్గానికి అభివృద్ధిలో గుర్తింపు తెచ్చానని 50కోట్ల రూపాయలతో మట్టపల్లి కృష్ణానదిపై ఆంధ్రా, తెలంగాణను కలుపుతూ వంతెనను నిర్మించడంతో పాటు నియోజకవర్గ పరిధిలోనే అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఎత్తిపోతల నిర్మాణాలు, మున్సిపాలిటీల అభివృద్ధి, గ్రామాల్లో అంతర్గాత రహదారుల నిర్మాణం చేపట్టాన న్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించుకునేం దుకు సిద్దంగా ఉన్నారని ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనను ప్రజలు వ్యతిరేఖిస్తున్నా రన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తానని న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరికలు....** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ బుధవారం బీఆర్ఎస్ పార్టీని వీడి ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

## అక్రమ దోపిడి, అగ్రకుల ఓటమి కోసం బిఎస్పీని గెలిపించండిః వట్టె



**సూర్యాపేట టౌన్ నవంబర్ 15 మనం న్యూస్:** అక్రమ దోపిడికి , అగ్రకుల నాయకుల ఓటమి కోసం బిఎస్పీ గుర్తు ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని తిమ్మాపురం, మోదిన్ పురం, జగ్గుతండా, రామన్నగుడెం, ఖాసీంపేట, దురాజ్‌పల్లి, గ్రామాలలో పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తొమ్మిది సంవత్సరాల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలకు బిఆర్ఎస్ పార్టీ అన్యాయం చేసిందని, మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ల అభివృద్ధి పేరుతో రూ. 1000 కోట్ల అవినీతికి పాల్పడిన మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అక్రమ సంపాదన బయటికి తీయాలని డిమాండ్ చేశారని విమర్శించారు. అగ్రకులాల నాయకులకు ఓట్లు వేస్తే బిల్డింగుల పైనుంచి చూస్తారని కాని, ప్రజల మధ్యకు వచ్చి పలకరించరని అన్నారు. మన రాతను మనమే మార్చుకోవాలని, ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ప్రచారంలో భాగంగా అవినీతి పరులను ఎదిరించిన సూర్యాపేట రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయిల కాళ్లను కడిగారు. ఈ కార్యక్రమంలో కుంభం వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, చింత నాగయ్య, శ్రీధర్, సోమమ్మ, వెంకటమ్మ, మల్లయ్య యాదవ్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

**తుంగతుర్తి, నవంబర్15(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ అధిష్ఠానం అభ్యర్థిని ప్రకటించిన తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున వివిధ పార్టీల నుంచి వలసలు మొదలయ్యాయి. బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో అధికార పార్టీ నుండి సుమారు 2500 మంది పార్టీ అభ్యర్థి మందుల సామేలు, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని గొట్టిపర్తి, సంగెం, తుంగతుర్తి, గానుగుబండ, రావులపల్లి, గాజులగూడెంతండ, వెంపటి వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ వారికి పార్టీ తరుపున కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తదనంతరం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆనంతరం చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్నిదేశించి



మందుల సామేలు మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికా పార్టీ ఆగడాలు మితిమీరి పోయాయని అభివృద్ధి కుంటుపడిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. 9మండలాల్లో అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున వలసలు ఉంటాయని సామేలు అన్నారు. ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాంగ్రెస్ గెలుపును ఆపలేరని అన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, దీప్లనాయక్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండిః ఎమ్మెల్యే గాదరి



**జాజిరెడ్డిగూడెం, నవంబర్15(మనం న్యూస్):** తొమ్మిదిన్నరేళ్లలో తుంగతుర్తి నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్లపహాడ్, కొమ్మాల, నాన్యతండా, లోయపల్లి, కోడూర్, తిమ్మాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకు నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ఓటు వేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ మూడు గంటల కరెంటు ఇస్తారన్నారు. సంక్షేమ పథకాలు అమలులో తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందనానరు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీ నర్సయ్య యాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్



మారిపెద్ది భవానిశ్రీని వాస్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, సర్పంచ్‌లు దబ్బేటి జ్యోతిరాణి, గంగాదరి వెంకటమ్మ, గాదరి శాంతమ్మ, గుగులోతు మాణిక్యం, ఎంపీటీసీలు బొడ్డు భద్రమ్మరా మలింగయ్య, బిక్‌నాయక్, సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న, నాగు, మోహనాచారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా... ఆశీర్వధించండి

- హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలుస్తా
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



15హెచ్‌ఎన్‌ఆర్1: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



15హెచ్‌ఎన్‌ఆర్2: సోమప్ప ఆలయంలో పూజలు

**హుజూర్‌నగర్(నేరేడుచర్ల),నవంబర్15,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే మళ్ళీ తనను గెలిపిస్తాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నేరేడుచర్ల మండలంలో బుధవారం చిల్లేపల్లి గ్రామం నుండి ర్యాలీ నిర్వహిస్తూ చింతకుంట, బోదలదిన్న, బూర్గులతండా, సోమారం, ముకుందపురం, దాచారం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో, తండాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల చప్పుళ్ళతో కోలాటాలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. సోమారం గ్రామంలో శివాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కమళ్ళ జ్యోతి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయబాబు, పట్టణ అధ్యక్షులు కొణతం వెంకట్‌రెడ్డి, ముఖ్యనా యకులు, కాసోజు శంకరమ్మ, జల్లేపల్లి వెంకటేశ్వ ర్లు, సుంకరి క్రాంతి, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగన్న గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం...వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని



**వేములపల్లి నవంబర్ 15 (మనం న్యూస్):** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం పార్టీ అభ్యర్థి జూలకంటి రంగన్న గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. నయా నవాబు మాదిరిగా దొరల గడీల పాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో లేని అధికార పార్టీ ఎమ్మెల్యే వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి తప్ప భాస్కరరావు కొత్తగా చేసిందేమి లేదని ప్రజలు గుర్తించాలన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు దందాలు చేసి మిర్యాలగూడను దోచుకోవడానికే ఓట్ల కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలవడానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలని కోరారు. నీతి నిజాయితీగా పార్టీలకు అతీతంగా చట్టసభల్లో ప్రజా గొంతుక వినిపించే అందరివాడుగా ప్రజలు తనను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని. మిర్యాలగూడ గడ్డపై మరోసారి ఎర్రజెండా ఎగరటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీని

## ఆర్థిక సాయం



**త్రిపురారం నవంబర్ 15 మనం న్యూస్:** త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామంలో మేకల శ్యాంసుందర్ (EX సర్పంచ్) కుమారుడు వెంకట్, కుక్కల సైదులు భార్య కుక్కల కృష్ణవేణి కి సర్జరి కావటంతో మెడిసిన్ ఖర్చుల కోసం వెంకట్ గారిని సంప్రదించగా వెంటనే స్పందిచి ఇంటికి వెళ్లి వారిని, వారి కుటంబసభ్యులను పరామర్శించి, వారికి 5000 రూపా యల ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరమల్ల జానయ్య,మేకల మల్లేష్, అక్కి జగన్, మోసంగి రవి, యర్రమల్ల కోటేష్,శివనేని మహేశ్, ఊట బాబు, కుక్కల రవి, మేకల మహేశ్‌లు పాల్గొన్నారు.ఎవ్వరైనా ఆపద సమ యంలో ఈ నెంబర్‌కు కాల్ చేసి 63056 92920 సంప్రదించవచ్చు.

## కాంగ్రేస్ పార్టీ 6 గ్యారెంటీలు ఇంటి ఇంటి ప్రచారం



**త్రిపురారం నవంబర్ 15మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ 6 గ్యారెంటీలు ఇంటింటికి ప్రచారంలి ప్రజలకు తెలియజేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి కుందూరు జయవీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎస్‌ఎస్పి క్యాంప్‌లో ఇంటి ఇంటి ప్రచారం చేయడం జరిగింది దళిత బంధు %దీజ% బంధు ఇస్తాను అని కుల సంఘాలను మోసం చేసిందని ఓటర్లకు తెలియజేయడం జరిగింది. మాజీ సర్పంచ్ అల్లంపల్లి జానయ్య నాగార్జున సాగర్ మాజీ యూత్ అధ్యక్షుడు కసిరెడ్డి నరేష్,గ్రామ యూత్ అధ్యక్షుడు వలసాని సైదులు,వలసాని శంకర్,మెదరి వాసు,మామిడి నాగయ్య,బోయ రవి,అనుముల బాలు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి పై దాడినీ ఖండించిన మండల అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి



**త్రిపురారం నవంబర్ 15మనం న్యూస్:** ఉప ఎన్నికల్లో వంద అబద్ధాలు చెప్పి, కోట్ల రూపాయల డబ్బులు విరజల్లి, మద్యం ఏరులై పాలించి తన అభ్యర్థి నోముల భగత్ కుమార్ ను గెలిపించిన ముఖ్యమంత్రి కేసి ఆర్ మళ్ళీ అబద్ధాలు చెప్పి ఓట్లు కొల్లగొట్టెందుకు వస్తుండంతొ.నాడు హాలియ సభలో ప్రజల సాక్షిగా చెప్పిన అబద్ధపు హామీల్లో ఒకటి నెల్లికల్లు ప్రాజెక్ట్ కుర్చీ వేసుకుని ఇక్కడే కూర్చుని ప్రాజెక్ట్ కడతానని చెప్పిన కేసీఆర్ 37 నెలల తరువాత నేడు ఓట్ల కోసం తన కొడుకుని ముఖ్యమంత్రి చేయటం కోసం ఫామ్ హౌస్ నుండి బయటకు వచ్చి మళ్ళీ నాగార్జున సాగర్ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారు. నెల్లికల్లు ప్రాజెక్ట్ శిలాఫలకానికే పరిమితమైంది. నేడు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ కి నెల్లికల్లు ప్రాజెక్ట్ వద్ద కుర్చీ సిద్ధం చేయటం జరిగింది.కుర్చీ లేకనే ఆయన ప్రాజెక్ట్ కట్టలేదా, సాగర్ ప్రజలకు ఎన్ని అబద్ధాలైనా చెప్పవచ్చునని దీమనా, నెల్లికల్లు పరిమిత నిరసన కారులతో శాంతియుతంగా నిరసన చేస్తున్న బిజేపి నాయకులు మీద నోముల భగత్ కుట్రపూరితంగా తన అనుయాయులు,అల్లరి మూకలు మహిళలు అని కూడా చూడకుండా మా మీద దాడికి పంపటం,మా కార్యకర్తలు,నాయకులను చితక బాదటమే కాక బిజేపి జిల్లా పార్టీ అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి మీద హత్యాయత్నానికి పాల్పడ్డారు. రాజకీయాలు నేరుగా చేయలేక ఇలాంటి దుర్మార్గానికి తెగబడ్డారు. మాకు తక్షణమే రక్షణ కల్పించాలి. మా పోరాటాన్ని ఆపలేరు నెల్లికల్లు ప్రాజెక్ట్ 24 వేల ఎకరాల సాగు కల ప్రజలు సిద్ధంగా ఉన్నారు మిమ్మలిని నాగార్జున సాగర్ నుండి తరిమేసే రోజులు వచ్చేశాయి. ఈరోజు త్రిపురారం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నల్గొండ పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కటకం మల్లికార్జున్. మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, గోవిందు, మండల సీనియర్ నాయకులు కిలారి సైదులు, కడియం సైదులు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు కేతావత్ రమేష్ నాయక్, ఇస్లావత్ లోకేష్ నాయక్, సర్ధార్ నాయక్, రాగం నాగరాజు, లచ్చు నాయక్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ కమధన చందర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కోదాడ,నవంబర్ 15 (మనం న్యూస్):** కోదాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధిలో శూన్యమని విసిగిపోయి బిఆర్ఎస్ నీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి అన్నారు. పట్టణంలోని 14 వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ కమధన చందర్ రావు అతని అనుచరులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీని వీడి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి,మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు లు పాల్గొని కాంగ్రెస్ పార్టీలో చేరిన కమధన చందర్ రావు సతీమణి మాధవి లకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో గెలిచి పార్టీలో సముచిత స్థానం కల్పించక బంగపడ్డ ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటాదని వారు అన్నారు. బిఆర్ఎస్ ను వీడి మా పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకెల నిరంజన్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగుపై కిసాన్ మేళ మరియు వ్యవసాయ ప్రదర్శన

**త్రిపురారం నవంబర్ 15 మనం న్యూస్:** త్రిపురారం మండలం కృషి విజ్ఞాన కేంద్రం కంప సాగర్ లో ఈరోజు అధిక సాంద్రత పత్తి సాగుపై కిసాన్ మేళ మరియు వ్యవసాయ ప్రదర్శనను నిర్వహించడం జరిగిందిలి. ఈ కార్యక్రమానికి డాక్టర్ స్వర్ణలతాదేవి, సహ సంచారకులు, విస్తరణ విభాగం, ఈ జె టి ఎస్ ఎం యు ముఖ్యఅతిథిగా హాజరై అధిక సాంద్రత ప్రతి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, ఏడిఆర్ రార్స్ పాలెం విశిష్ట అతిథిగా హాజరై పంట అవశేషాలను కాల్చడం వలన కలిగే దుష్ప్రభావాలను వరి అనంతరం యాసంగిలో బాగు చేయాల్సిన పంటలు గురించి తెలియజేశారు. డాక్టర్ అముత ప్రధాన శాస్త్రవేత్త కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం కోయంబత్తూర్ హాజరై భారత దేశంలో పత్తి సాగు





దిగుబడులను పెంచుకోవడానికి రైతులు అవలిమ్బా అవలింబిచాల్సిన అధిక సాంద్రత పత్తి సాగు గురించి వివరించారు. రెడ్డీస్ ల్యాబ్ అధినేత శరత్ చంద్రారెడ్డి వ్యవసాయంలో రైతులు అవలింబిచాల్సిన నూతన పద్ధతులను వివరించారు. డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రగతిని అధిక సాంద్రత పత్తి సాగులో కృషి విజ్ఞాన కేంద్రం పాత్రను వివరించారు. డాక్టర్ ఎస్ లింగయ్య వ్యవసాయ పరిశోధన స్థానం హెడ్ యాసంగి కు అనువైన వరి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, పల్లవి, శ్రీధర్, శివప్రసాద్, సాయికిరణ్, యంగ్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. అధిక సాంద్రత భక్తి సాగు మిరపలో సస్యరక్షణ వివిధ పంటల్లో విత్తన శుద్ధి వాతావరణ ఆధారత సలహాలు పెరట తోటల పెంపకం పెడ్ నైటీ ల క్రింద కూరగాయలు సాగు వంటి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నూజినాడు, రాశి, క్రిస్టల్, మహేంద్ర ట్రాక్టర్స్, కోరమండల్, ఎరిస్, ఇప్పు, సింజెటా, తెలంగాణ సీడ్స్, కంపెనీలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన సుమారు 500 మంది రైతులు పాల్గొన్నారు

# కోదాడ అసెంబ్లీ బరిలో 34 మంది అభ్యర్థులు

## -ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ



**కోదాడ,నవంబర్ 15(మనం న్యూస్):** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ బుధవారంతో ముగిసింది. కోదాడ అసెంబ్లీలో మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ముగ్గురి అభ్యర్థుల నామినేషన్లను సరైన ధ్రువపత్రా లు లేక తిరస్కరణకు గురయ్యాయి. మరో ఇద్దరు తమనామినేషన్లు ఉపసంహరించుకోగా 34 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ తెలిపారు.

# బాధితుడిని పరామర్శించిన మార్కెట్ చైర్మన్



**చిట్యాల, నవంబర్ 15(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డ్ నివాసితుడు షేక్ బషీర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న చిట్యాల మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, వార్డ్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, చిట్యాల లారీ ఓనర్స్ అధ్యక్షుడు జగిని బిక్షం రెడ్డి, చిట్యాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య బషీర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

# ఎన్.ఎస్.యు.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉయ్యాల సుమంత్



**చిట్యాల, నవంబర్ 15(మనం న్యూస్ ):** చిట్యాల మండల ఎన్.ఎస్.యు.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన ఆ పార్టీ విద్యార్థి నాయకుడు ఉయ్యాల సుమంత్ నియమితులయ్యారు. ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూర్ విడుదల చేసిన నియామక పత్రాన్ని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ బుధవారం సుమంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన కోమటిరెడ్డి బ్రదర్స్ తో పాటు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం కు కృతజ్ఞతలు తెలిపారు.

# పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

## - జిట్టా బాలకృష్ణారెడ్డి

## - బీఆర్ఎస్ లో చేరిన వివిధ పార్టీల నాయకులు, యువకులు





**బీబీనగర్: నవంబర్15, (మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పార్టీ రాష్ట్ర నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కొండమ డుగు, వెంకిర్యాల తదితర గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, యువజన నాయకులు బాలకృష్ణారెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరిలో ముచ్చటగా మూడోసారి కూడా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలబోతున్నట్లు జిట్ట అన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కేవలం తన రాజకీయ భవిష్యత్తు కోసం తప్ప నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏనాడూ పోరాడలేదని విమర్శించారు. పైళ్ల శేఖర్ రెడ్డికి భారీ మెజార్టీతో విజయం సాధించే దిశగా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల ప్రభాకర్, నాయకులు చింతల లక్ష్మీనారాయణ, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, సోమారం శంకర్, జాన మల్లేష్, చెరుకు భాస్కర్ గౌడ్, సామల ప్రవీణ్ రెడ్డి, శివగల్ల ఇస్తారి, బత్తుల శ్రీనివాస్ గౌడ్, చిన్నగల్ల అశోక్, కడెం చంద్రశేఖర్, కనకబోయిన రాజమల్లేశ్, బాలరాజ్, శ్రీకాంత్ గౌడ్, యాస సంతోష్ రెడ్డి, బద్దం స్వామి, మహేష్ గౌడ్, శివగల్ల నరేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ట్రస్టు తరపున ఆర్థిక సహాయం



## - గుత్తా అమిత్ రెడ్డి ఔదార్యం

**చిట్యాల, నవంబర్ 15(మనం న్యూస్ ):** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన మృతుల కుటుంబాలకు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులకు పది వేల చొప్పున మూడు కుటుంబాలకు 30000 రూ.లను సహాయంగా అందించారు. మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, ట్రస్టు సభ్యులు జన్నపాల శ్రీను, నరేష్, గోపాల్ మృతి చెందిన చెందిన పల్లపు ఇస్తారి(70), పల్లపు బజారు (65), చింతల సైదులు(45) కుటుంబాలకు బుధవారం ఈ సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్ గౌడ్, జన్నపాల శ్రీను, నడింపల్లి గోపాలు, ఉడుగు పాండు, రూపని ఎల్లయ్య, రాచమల్ల వెంకన్న, బోయ స్వామి, చిన్న స్వామి, మాదగొని నరేష్, సోమనబోయిన మహేష్, దండంపల్లి శివ, మర్రి అశోక్, సుగూరి శ్రవణ్, ఈదుల శివ, రూపని వెంకన్న, జన్నపాల స్వామి, సాగర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా పనిచేసే సిపిఎం అభ్యర్థిని గెలిపించండి:చెరుపల్లి




**చిట్యాల, నవంబర్ 15(మనం న్యూస్ ):** పార్టీలు మారే అభ్యర్థులకు ఓటు వేసే కంటే నిజాయితీగా పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా చట్టసభల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి దోహద పడుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. నేరడ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రమాదకరమైన రాజకీయాలు బిజెపి నడుపుతుందని విమర్శించారు. పేదల పక్షాన పోరాడే సిపిఎం పార్టీ చట్టసభల్లో ప్రజల పక్షాన తమ వానిని వినిపించాలని ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని అన్నారు. కష్టజీవుల హక్కులు కాపాడడం కోసం ప్రపంచమంతా కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయని, పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ సిపిఎం అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు, నాయకులు తుమ్మల వీరారెడ్డి, జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఆరూరి శ్రీనివాసులు, శీలా రాజయ్య, మాజీ ఎంపీపీ జొర్రీగల శ్రీనివాసులు, గ్రామానికి చెందిన నాయకులు కందగట్ల గణేష్, పిల్లలమర్రి లక్ష్మయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

## కంకణాల వెంకట్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరిన గొడకొండ్ల యువకులు



**చింతపల్లి నవంబర్ 15 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సౌబాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల రూ.3000 ఇవ్వనున్నట్లు తెలిపారు.భవిష్యత్ భద్రత బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని,బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.సీఎం కేసీఆర్ బడుగు,బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే రవీంద్ర కుమార్కి ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయం ఆలయ కమిటీ ఛైర్మన్ మల్లోజు జగన్,ఉప సర్పంచ్ కట్కూరి నారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదేపల్లి నిరంజన్,కొడిదుట్టి లక్ష్మణ్,చింతల మదారు,గడ్డం శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు** ....పల్లేటి కృష్ణ,పల్లపు కొండల్,తమ్మడగొని జంగయ్య,తమ్మడగొని నాగరాజు,గజ్జి కృష్ణ,బండి శివ,పల్లపు విష్ణు,పల్లపు రాజేష్,మాదారం శేఖర్, పల్లపు సిద్దు, కేశగోని లక్ష్మణ్,తమ్మడగొని గిరీష్, మాదగోని మదారు,సురిబి యాదయ్య,వల్లపు శ్రీను,అండా స్వామి,తదితరులున్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**– పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకై ఆయన సతీమణి వనిత ఇంటింటి ప్రచారం**



**బీబీనగర్: నవంబర్15, (మనం న్యూస్) :** భువనగిరి నియోజకవర్గంలో పైళ్ల శేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వాదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి వనిత కోరారు. బుధవారం మండలంలోని రాఘవపురం, రుద్రవెల్లి గ్రామాలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ, నియోజకవర్గానికై చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి, పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పిట్టల శ్యామల శ్రీనివాస్, రామకృష్ణ, టీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, ఎంపీటీసీ గుంటిమీది అండాలు అశోక్, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుర్వి బసవరాజ్ గౌడ్, బియ్యా కిషోర్ గౌడ్, జక్కి నరసింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**చింతపల్లి నవంబర్ 15 (మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్(వరాల్) పట్టణంలో స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీని సభ్యులు ఓటు హక్కుతో బుధవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా వెలుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బోడ రాజు, ఉపాధ్యక్షులుగా మస్కు గిరి, రాఘవేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..... సభ్యులందరూ ఐకమత్యంతో ఉంటూ ఎవరికైనా అత్యవసర పరిస్థితిలో ఆర్థికపరమైన తోడ్పాటు అందించేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వాలు కూడా అదునాతనమైన సాంకేతిక పరికరాలు సబ్సిడీపై అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు కాశీ విశ్వనాథ్, నర్సింగ్ కృష్ణ గౌడ్, కందుల శ్రీరాము లు, సందపట్ల లక్ష్మణ్ సాగర్ మండల ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండలంలో సుడిగాలి ప్రచారం నిర్వహించిన ఉత్తమ్ పద్మావతి



**కోదాడ, నవంబర్ 15(మనం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలో పాలారం,రంగయ్య గూడెం,త్రిపురవరం గ్రామాలలో సుడిగాలి ఎన్నికల ప్రచారం నిర్వహించిన కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేసి నిరుపేదలైన ప్రతి ఒక్కరికి అర్హత గల పథకాలను వారికి అందే వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.నామీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి శూన్యం చేసిన వర్కు లు కూడా కమిషన్లకు కక్కుర్తిపడి నాణ్యత లోపాలతో చేపట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుంభం సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కొండమడుగు గ్రామ నాయకులు



**బీబీనగర్: నవంబర్15, (మనం న్యూస్) :** మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన యువజన నాయకులు కొంగల నర్సింగరావు, బండారి రాములు బుధవారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కుంభం గెలుపుకై గ్రామంలో తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పంజాల అంజి గౌడ్, శ్రీరాములు గౌడ్, తోటకూరి మహేష్, అఫ్రోజ్, దేశం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరుకున్న సాయి రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్

**– 200 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిక**



**చింతపల్లి నవంబర్ 15 (మనం న్యూస్):** చింతపల్లి మండలం సాయిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్ తో పాటు 200 మంది బీఆర్ఎస్ నుంచి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమక్షంలో బుధవారం సొంత గూటికీ చేరుకున్నారు. ఈ సందర్భంగా బాలు నాకు మాట్లాడుతూ... రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ప్రజలందరూ ఓటుతో గద్దె దించేందుకు సిద్ధమయ్యారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు.. అధికారం ఉన్నప్పుడు హామీలు అమలు చేస్తే ప్రస్తుతం ఎన్నికల్లో ప్రజలను ఓట్లు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలలో వెలుగులు నింపడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మునుకుంట్ల శేఖర్ గౌడ్, ముద్దం రవీందర్ గౌడ్, గండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఎస్పి పార్టీ నాయకులు



**చిట్యాల, నవంబర్ 15(మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఎస్పీ పార్టీ నాయకులు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని సాయి బృందావన్ కాలనీ, సాయి ద్వారక పూరి కాలనీ, ఇందిరా నగర్ కాలనీ ముస్లిం మైనార్టీ కాలనీలకు చెందిన మహిళలను వృద్ధులను నిరుద్యోగులను ఓటు కోసం అభ్యర్థన చేయడం జరిగింది. నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఏనుగు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరి ఆశీర్వాదంతో చట్టసభకు పంపిచాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు గ్యార శేఖర్, జిట్ట నరసింహరాజు, ఔరండి ప్రశాంత్, అన్నిమల్ల సైదులు, గాదె ఎల్లేష్, సంపత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు , జై భీమ్ జై బీఎస్పీ జై ఆర్ ఎస్ పి కలుద్దాం, నిలుద్దాం, గెలుద్దాం , వర్ధిల్లాలి మేడి ప్రియదర్శిని నాయకత్వం అంటూ నినాదాలు చేస్తూ గడపగడప ప్రచారం నిర్వహించారు.

## ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు నవంబర్ 15 (మనం న్యూస్)**మునుగోడు మండలంలోని రావిగూడెం గ్రామనికీ చెందిన మాడుగుల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య గ్రామ పెద్దలు,యువకుల సహకారంతో మృతుని కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు కల్పించడానికి గ్రామంలోని దాదాపు 33 మంది పెద్దలు, యువకులు, ముందుకొచ్చి తమకు తోచినంత ఆర్థిక సహాయం మొత్తం 27,200 /- రూపాయలు అందించారు. ఈ యొక్క ఆర్థిక సహాయం చేసిన వారికి మృతుని కుటుంబ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రెడ్డిమల్ల రామ్ శంకర్, ఉడుత శ్రీశైలం, సంపంగి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పల హనుమంతు, బొల్లు శీను, మాడుగుల మనమ్మ, ఎల్లమ్మ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల మండలంలో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



**దామరచర్ల నవంబర్ 15 (మనం న్యూస్ ):** దామరచర్ల మండల కేంద్రంలో సాయిదుర్గ నగర్ కాలనిలో BRS ప్రచారం చేస్తున్న నాయకులు డి.వెంకటేశ్వర్లు (DV) కోండరవు.బ్రదర్స్ మాజీ వైస్ సర్పంచ్ వీరసైదులు, నాగేశ్వర రావు,శ్రీను, అజ్మీరా.మాలు నాయక్ ,షేక్. జాని, జాంగిగ్, డేరంగుల. సత్యం, కుంచే.శివ, కోటగిరి.లక్ష్మణ్ ,రావూరి. రంగా నాయక్, శ్రీనునాయక్.. రమావత్.వికాస్, రమావత్ .రాజశేఖర్, పిచ్చయ్య ముఖ్యనాయకులు వార్డ్ సభ్యులు పాల్గొని మన భాస్కరరావు గారి ని అధిక మోజరిటి తో గెలిపించాలి.. మన ఊరి ని అభివృద్ధి చేసుకుందాం! అని కోరడం జరిగింది.. ప్రజలలో మంచి స్పందన ఉంది అని నాయకులు తెలియజేశారు..

## ప్రతాప్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిరుపేద మహిళలకు పట్టుచీరలు పంపిణీ కార్యక్రమం



**నాగార్జునసాగర్ నవంబర్ 15 మనం న్యూస్** ప్రతాప్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలో నిరుపేద మహిళలకు నారాయణపేట్ పట్టుచీరలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి చేతుల మీదిగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు బుధవారం రాష్ట్ర నాయకులు నివాసంలో ప్రతాప్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలో నిరుపేద మహిళలకు నారాయణపేట్ పట్టుచీరలను తన తండ్రి వర్ధంతి సందర్భంగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముఖ్య సలహాదారుడు కర్ణ శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చేనేత కార్మికురాలికి ఆర్థిక సహాయం చేసిన కర్నాటి విద్యాసాగర్



**నల్గొండ- నవంబర్ 15( మనం న్యూస్)** పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిరుపేద చేనేత కార్మికురాలికి ఆర్థిక సాయం అందజేసిన కర్నాటి విద్యాసాగర్ గారు చండూరు మున్సిపాలిటీ పరిధిలో నిరుపేద చేనేత కార్మికుడు తిరందాసు రామచంద్రం మరణించినారు అట్టి విషయాన్ని చండూరు పద్మశాలి సంఘం వారు కర్నాటి విద్యాసాగర్ గారికి తెలియజేయడంతో తక్షణమే ఆ కుటుంబానికి పద్మశాలి సంఘం తరఫున పదివేల రూపాయలు 10000ఆర్థిక సహాయం అందజేశారు పద్మశాలి సంఘం వారు ఒక క్వింటల్ బియ్యం ఇచ్చినారు చండూరు పట్టణంలో నిరుపేద చేనేత కార్మికులకు కర్నాటి విద్యాసాగర్ గారు పద్మశాలి సంఘం తరఫున ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పినారు ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం గంజి వెంకటేశం ధర్మేందర్ రాయిరాల నగేష్ గారు గంజి శ్రీనివాసులు గారు పద్మశాలి సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# వేముల వీరేశంకు మద్దతుగా కాంగ్రెస్ నేతల ప్రచారం

**చిట్యాల, నవంబర్ 15(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణంలోని 12వ వార్డులో... కాంగ్రెస్ నాయకులు బుధవారం ఉదయం నుండే ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోను, ఆరు గ్యారెంటీ పథకాలను మహిళలకు వివరించారు. పోలీస్ స్టేషన్ పక్కన గల గోకుల సత్తిరెడ్డి హోటల్ వద్ద ప్రచార కరపత్రాలను అందజేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వార్డు కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి కృష్ణయ్య, దామనూరి సైదులు ఇతర నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

**వేముల వీరేశం గెలుపు కొరకు తనయుడు ప్రచారం**

చిట్యాల మండలం నేరడ గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ గ్రామంలో కాటమయ్య గుడి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి దుబ్బాక అమరేందర్ రెడ్డి (ఎన్నారై) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వేముల విపుల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల విరేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.దుబ్బాక అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో



అధికారంలోకి వస్తుంది రాగానే సోనియా గాంధీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేసి ప్రతి పేదవాడి అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. వేముల వీరేశమును అత్యధిక మెజార్టీతో గెలిపించి నకిరేకల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డగాని నరసింహ గౌడ్, దుబ్బాక జగ్జీవన్ రెడ్డి, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, చిరబోయిన కృష్ణయ్య, మిర్యాల నరేష్, సముద్రాల శంకర్, వర్కాల గాలిబ్, మిరియాలమహేందర్, వెంకట్రావు,చంద్రయ్య,వార్డు సభ్యులు దోటీ లింగయ్య, రామచంద్రు,వడ్డేపల్లి పుష్ప, బిక్షం,వల్లం యాదిరెడ్డి, లింగారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

**వేముల వీరేశం గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు. రాబోయే శాసనసభ ఎన్నికలలో నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ



శాసనసభ్యుడు వేముల వీరేశం గెలుపును కాంక్షిస్తూ తాళ్ల వెల్లంల గ్రామ యువకులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్ల వెల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం, కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీనరసింహ,గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలం మెట్ల సైదులు, నకిరేకంటి అంజయ్య, గోపగోని వెంకన్న, గోపగోని రాజు, తన్నీరు బిక్షం, పాలాది శ్రీను, మొదలైన గ్రామ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు బత్తుల నరసింహ మాజీ వార్డ్ మెంబర్, జనగాం శ్రీను, నకిరేకంటి నాగేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యూత్ సభ్యులు వీరమల్ల మనోజ్, వీరమల్ల విజయ్, చికిలం మెట్ల నాగరాజు, పానుగుల్ల రాజు, పాలకూరి లింగస్వామి, యాట నిఖిల్, నకిరేకంటి శ్రవణ్, బత్తుల ప్రవీణ్, పానుగుల్ల కిరణ్, బైరు గణేష్, ఏరుకొండ శివ, కొమ్మనపల్లి కృష్ణ, షేక్ నజీర్, నీలం శివ, జిల్లపల్లి స్వామి, పానుగుల క్రాంతి, మొదలైన వారు పార్టీలో చేరడం జరిగింది.

## బిజెపిలో చేరికలు



**మునుగోడు నవంబర్ 15 (మనం న్యూస్)** మునుగోడు మండలానికి చెందిన సీనియర్ నాయకులు బుధవారం రోజున బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సురిగీ నరసింహ గౌడ్, పెంబల్ల జానయ్య,కంభంపాటి నరసింహ, బండారు యాధయ్య బొబ్బిలి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై రాజగోపాల్ రెడ్డి చిన్న చూపు

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శంకర్**

**చండూరు నవంబర్ 15 ( మనం న్యూస్)** దళితులపై కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిన్నచూపు చూస్తున్నారని, తమని పట్టించుకోవడంలేదని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు 2018 జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్లో ఆయన గెలుపుకు కృషి చేశామన్నారు. కాంగ్రెస్ కు రాజీనామా చేసి బిజెపిలోకి వెళ్లి కాంట్రాక్టర్ల పేరుతో లాభాలు పొందారన్నారు. తిరిగి కాంగ్రెస్‌కి రావడంతో ఆయన ఎస్సీ సెల్ దళిత నాయకులను, ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తమని గుర్తించని ఎడల 7 మండలాల్లో, ప్రతి గ్రామంలో తమ సంఘం ఆధ్వర్యంలో



ఆయన ఓటమికి సిద్ధమవుతా మన్నారు. మళ్లీ బిజెపికి రాజీనామా చేసి కాంగ్రెస్ లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడడం సిగ్గుచేటు అన్నారు. మునుగోడు నియోజక వర్గంలో దళితులు కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమ ంలో ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఇరిగి వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు ఇరిగి శంకర్ , మరి గూడెం మండలాధ్యక్షుడు ఈసం సుందర్, తిరిగి మల్లేశం, వర్కాల యాదయ్య, నరసింహ, రాజు, పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు

**-బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య**



**నకిరేకల్, నవంబర్ 15,(మనం న్యూస్):**నకిరేకల్ పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు సీఎం కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై సుమారు 100 మంది నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్



**నకిరేకల్, నవంబర్ 5,(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్ భువనగిరి పార్లమెంటు సభ్యులు పెద్దలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని నల్గొండ లోని వారి నివాసంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్ మర్యాదపూర్వకంగా కలిసి, రానున్న ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నకిరేకల్ మండలం తాటికల్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ దోసపాటి వెంకటనారా యణ నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మె



ల్యే అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో, భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అనుచరుడు తండు నగేష్ మరియు అతని అనుచరులు దాదాపు 150 మంది నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు మరియు నకిరేకల్ పట్టణానికి చెందిన మాజీ వార్డ్ సభ్యురాలు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గోలి పద్మ కాంగ్రెస్ అభ్యర్థి వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ఎర్రజెండాతోనే సాధ్యం..

**– సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి.**



**మునుగోడు నవంబర్ 15 (మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ జెండాలు కండువలను మార్చి డబ్బు ప్రలోభాలతో ప్రజలను మోసం చేసేందుకు వచ్చే నాయకులను ఓడించి పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ అండగా ఉండే తమకు ఒకసారి అవకాశం ఇవ్వాలని సిపిఎం మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి కోరారు మంగళవారం మండల ంలోని కల్వకుంట్లలో ప్రచారాన్ని ప్రారంభించి కొంపెల్లి , చీకటి మామిడి, చోల్లేడు , దుబ్బ కాల్వ , మునుగోడు లో ప్రచారాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రలోభాలు పెట్టి ప్రజలను మోసం చేసే అభ్యర్థులు కావాలన్నా .. పేద ప్రజల కోసం ప్రశ్నించే ఎర్రజెండా నాయకులు కావాలనో ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. కాంట్రాక్టుల కోసం , ఉన్న ఆస్తులను కాపాడుకోవడం కోసం ప్రజల్ని ప్రలోభ పెట్టి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పట్నాల్లో ఉండే నాయకులు గెలిపిస్తే అభివృద్ధి జరిగేది ఎట్లా అని అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే నాయకులను గెలిపిస్తే ప్రజా సమస్యలతో పాటు పేద ప్రజలకు అందాల్సిన పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రశ్నించే గొంతుగా పనిచేసేందుకు తమను గెలిపించాలని కోరారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు చెందాల్సిన పకృతి సంపదను పెట్టుబడుదారులకు చౌక ధరల్లో పెట్టుబడుదా రులకు కట్టబెట్టడంతో పెట్టుబడుదా రులు ధరలు అధికంగా పెంచి ప్రజల నడ్డి విరిగే విధంగా ప్రభుత్వాలు 300కు ఉన్న గ్యాస్ సిలిండర్ 12 వందల కు పెంచడంతో పేద ప్రజలు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రతి సంవత్సరం నిరుద్యోగుల సమస్యలను తీర్చేందుకు రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి 10 సంవత్సరాలలో 20 కోట్ల నిరుద్యోగుల భర్తీ ఎక్కడ చేశావో చూపించాలని కేంద్ర ప్రభుత్వానికి సవాలు విసిరారు. గత పది సంవత్సరాలుగా పేద ప్రజల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించకుండా దళిత బంధు పథకం ఆశ చూపి మరోసారి పేద ప్రజలను మోసం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పెద్ద కుట్ర కు తెరలేపిందని అన్నారు . రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పరికరాలను , విత్తనాలను అందించకుండా రైతుబంధు పథకాన్ని అడ్డం పెట్టుకొని రైతులను మోసం చేస్తున్నదని ఆరోపణ చేశారు .మునుగోడు గడ్డ అంటేనే కమ్యూనిస్టుల అడ్డగా మళ్లీ చరిత్రను పునరావతం చేసే విధంగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కమ్యూనిస్టు తమ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు . ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరుగాంచిన నల్లగొండ ను ఎర్రగొండ గా చెప్పుకునే విధంగా మహనీయులు చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టుల బలం నిరూపించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. కమ్యూనిస్టుల మనోభావాలను దెబ్బ తినే విధంగా ప్రసంగాలు ఇస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కమ్యూనిస్టులు నడుం బిగించి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు . గత పది సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్రాలను పాలిస్తున్న బిజెపి బిఆర్ఎస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని మండిపడ్డారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్త కొత్త హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు మారతాయని ఆశించిన పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దళిత ముఖ్యమంత్రి , మూడెకరాల భూమి , డబల్ బెడ్ రూమ్ వంటి పథకాలను ఆశ చూపి పేద ప్రజలను నిట్టున ముంచారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను విస్మరించి పాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు.. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ అండగా ఉండే కమ్యూనిస్టు పార్టీలకు జరుగుతున్న యుద్ధం అని అన్నారు . ఉమ్మడి నల్గొండ జిల్లాలో మళ్లీ ఎర్రజెండా రాజ్యం కోసం సిపిఎం ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ప్రత్యర్థులకు దీటుగా గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , ఎంపీటీసీ చాపల మరయ్య , మిర్యాల వెంకన్న , మిర్యాల భరత్ , వరుకుప్పల ముత్యాలు , బోట్ట శివ , యారసారాని శ్రీను ,వేముల లింగస్వామి , వీరమల్లు , సాగర్ల మల్లేష్ , వ్యాసరాని వీరయ్య , వంశీ , గణేష్ తదితరులు ఉన్నారు.

# మునుగోడు గడ్డ కాంగ్రెస్ అడ్డా

**– పలు గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్న మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి**

**– అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**–కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**– బిజెపి బిఆర్ఎస్ చేతగాని పార్టీలు**





**మునుగోడు నవంబర్ 15( మనం న్యూస్)** మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, సిపిఐ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా రాజీనామాతో ఉప ఎన్నికలు వచ్చాయి మునుగోడు ప్రాంతం అభివృద్ధికి ముందడుగు వేసింది. ఇంకా మరింత అభివృద్ధి జరగాలంటే మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి. బీఆర్ఎస్ చేతగాని ప్రభుత్వం వల్ల నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదు. తెలంగాణ ప్రజలు ఆ కుటుంబం చేతిలో బందీలుగా ఉన్నారు వారికి విముక్తి కల్పించాలి కెసిఆర్ ని గద్దె దింపడమే నా లక్ష్యం అని అన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రాంతం అభివృద్ధి జరగాల ంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పూన్న కైలాస నేత, జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనమును విజయవంతం చేయండి



**నకిరేకల్, నవంబర్ 15,(మనం న్యూస్):** అప్రజాస్వామీక కేసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించుటకు ఉద్యమకారులు, నిరుద్యోగులు, రైతులు కార్మికులు, కృషి చేయాలి అనే అంశముతో నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డు లోని గీత మందిరంలో నేడు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుంది కావున ఈ సమ్మేళనమునకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకావాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశములో మాట్లాడుతూ... ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతున్నారు. తెలంగాణ ఆర్థిక సామాజిక జీవనాన్ని పూర్తిగా విధ్వంసం చేసి ప్రజాస్వామ్య పాలనా విలువలపై తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలపై ఇనుప పాదం మోపిన ఈ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడకపోతే అసాధారణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను కాపాడుకోలేము ఇప్పుడు ఈ చారిత్రక బాధ్యతను నెరవేర్చేందుకు తెలంగాణ సమాజం నుండి వచ్చిన విలువైన ప్రజాభిప్రాయాలను గౌరవించాల్సిన బాధ్యత ఉంది. దశాబ్దాల ప్రత్యేక కళ సాకారం చేయడమే గాక,ఇప్పుడు తిరిగి తెలంగాణలో ప్రజాస్వామ్యము వాతావరణం కల్పించడానికి సహకార ఉద్యమ ఆకాంక్షలను సహకార చేసుకొనుటకు ఈ సమ్మేళనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నియోజక వర్గం కన్వీనర్ పులి పాపయ్య విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీర నాయక్ , తెలంగాణ ఉద్యమ నేతలు యానాల లింగారెడ్డి,నాగులవంచ వెంకటేశ్వర రావు, బొమ్మ కంటి కొమరయ్య తెలంగాణ ఉద్యమ నాయకులు ,పల్లెబోయిన జానీ,నుక మల్లేష్, ఒంటెపాక సైదులు, ఒంటెపాక శ్రీనివాస్, మాధగోని మోహన్,జి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం



**నాగార్జునసాగర్ నవంబర్ 15 మనం న్యూస్:** అభ్యర్థి నోముల భగత్ నివాసంలో బుధవారం నాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ చేసినటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆయన అన్నారు నందికొండ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 58 59 నివాస గృహాల హక్కు పత్రాల పంపిణీ సిసి రోడ్లు నిర్మాణం పైలాన్ కాలనీలో ఆధునిక బస్టాండ్ షాపింగ్ మాల్ అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినందున ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ ను అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్ కౌన్సిలర్లు హిరేఖ రమేష్ జి మంగత నాయక్ మోహన్ నాయక్ పట్టణ కార్యదర్శి బుస రాజుల కృష్ణయ్య పలువురు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి:కొండా బీమయ్య గౌడ్



**కోదాడ,నవంబర్ 15(మనం న్యూస్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన బీఎస్పి తోనే సాధ్యం అని ఆపార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కొండా బీమయ్య గౌడ్ అన్నారు. బుధవారం కోదాడ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన బీఎస్పి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఎస్పి పార్టీ బిసి లకు జనాభాకు తగ్గట్టుగా సీట్లు కేటాయించి ఏపార్టీ చేయని సాహసం చేసిందన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వివిధ స్థాయిలలో బీసీ కులాల కు సముచిత స్థానం కల్పించారన్నారు.సామాజిక న్యాయంను కలిగి ఉన్న బీఎస్పి పార్టీకి ప్రజలు పూర్తి మద్దత్తు ప్రకటించాలన్నారు.కోదాడ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్ ను బహుజనులంతా కలిసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశం లో మోతె మండల అధ్యక్షుడు అండెం గోపి గౌడ్ ,ఈసీ మెంబర్ అప్పల సందీప్ గౌడ్,ఐతబోయిన ఉపేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కుంభం కుమార్తె కీర్తి రెడ్డి



**భువనగిరి, నవంబర్ 15 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎం ఎల్ ఏ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపునుఫ కాంక్షిస్తూ బుధవారం బంజారాహిల్స్ లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కీర్తి రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్, జిల్లా కార్యదర్శి ఎం డి మజార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ దొనకొండ వనిత ,మాజీ కో ఆప్షన్ మెంబర్ టైగర్ అబేద్ అలీ బాయ్, టీపీసీసీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ పిన్నింటి స్టాన్లీ, పెంట వినయ్, పెంట నితిన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్ లు బెండ్ శ్రీకాంత్, కొల్లూరి రాజు, వెంకట్ నాయక్, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం డి ఎజాజ్ , మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు రషీద్ హుస్సేన్, ఇష్రత్ జహ తదితరులు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్‌లో చేరిన టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోసంగి శ్రీను



**నల్గొండ - నవంబర్ 15 (మనం న్యూస్)** తెలంగాణ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గోసంగి శీను బుధవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరాలంటే మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెరుకు సుహాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి



**భువనగిరి, నవంబర్ 15 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ బుధవారం బండారు లోకేశ్వర్ ఆధ్వర్యంలో 23 వ వార్డ్ లో గడప గడపలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 23 వ వార్డు అధ్యక్షులు బండారు లోకేశ్వర్ మాట్లాడుతూ మూడోసారి కూడా పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చెందేలా చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల బద్రయ్య, కందికొండ సహదేవ్, బుచ్చాల స్వామి, బర్రె రమేశ్, సురుపంగ సుబాష్, బండారు శివ శంకర్, గుడెంకి లక్ష్మీ నరసయ్య, దార్గయి ఎల్లేష్, గంగారం స్వామి, భూషపాక సావిత్రి, దండు రాము, పెంబర్తి దినేష్, మంజుల, గాయత్రి, శ్యామల మరియు వార్డ్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**మునుగోడు నవంబర్ 15(మనం న్యూస్)** మునుగోడు మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సర్పంచు, వార్డ్ మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పులిపలుపుల గ్రామ సర్పంచ్ పందుల మారయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కంభంపాటి సైదులు, ఏడవ వార్డు సభ్యులు కంభంపాటి మమతా జానయ్య, గోపనబోయిన భానుప్రసాద్, ఎండి రఫీక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోటి నారాయణ, సోలిపురం సర్పంచ్ నకిరేటికంటి యాదయ్య, వైస్ ఎంపిపి అనంత వీణ లింగస్వామి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోటి యాదగిరి, మాజీ సర్పంచ్ వెంకటయ్య,బొడ్డుపల్లి నగేష్,యువజన నాయకులు జంగిలి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**వలిగొండ, నవంబర్ 15 (మనం న్యూస్):** మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల వెంకటరెడ్డి, ఎలిమినేటి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం

**- గ్రామ గ్రామాన జన నీరాజనాలు**
**- మోతె మండలానికి కాళేశ్వరం నీళ్ళు అందించిన ఘనత సీఎం కేసీఆర్ ది:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,ఎమ్మెల్సీ రవీందర్రావు.**





**కోదాడ,నవంబర్ 15(మనం న్యూస్)** మరోసారి కోదాడ గడ్డ పై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని కోదాడ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మోతె మండలంలోని గోపతండ, నేరేడువాయి, తుమ్మగూడెం, నరసింహపురం, రావికుంట తండా, కూడలి, సర్వారం, గోల్ తండా, బుర్కచర్ల,రాంపురం తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ...కోదాడ నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది.ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు.కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి.. నిత్యం ప్రజలకు అందుబాటు లో ఉండే నేను. ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నాను అని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో, మ్యానిఫెస్టో విడుదలలో,ప్రచారంలో ఎట్లైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుంది అని అన్నారు.బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయింది అని తెలిపారు.కెసిఆర్ గారు ప్రవేశపెట్టిన దళిత బంధు,రైతుబంధు,ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు.అదే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి,హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్యారెంటీ అని ఆయన అన్నారు.వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని ఆయన తెలిపారు.తెలంగాణలో 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం 5 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.తెలంగాణ అన్నపూర్ణ పథకం' పేరుతో... తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు అధికారంలోకి మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేయడం జరుగుతుంది అని తెలిపారు. వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంపు,రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16,000 వేలకు పెంపు,మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16,000 ఇవ్వడం జరుగుతుంది. సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు రూ.3,016లు భృతి,ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.అర్హులైన వారికి రూ'.400లకే గ్యాసి సిలిండర్,అక్రిడేషన్ కార్డున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆరోగ్య లక్ష్మీ పెంపు ఆరోగ్య లక్ష్మీ రూ.15లక్షలకు పెంచడం జరుగుతుంది అని ఆయన అన్నారు.బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం,దళిత బంధు కొనసాగింపు జరుగుతుంది అని ఆయన అన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత వేగంగా అభివృద్ది చెందిన రాష్టం లేదు అని అన్నారు.ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి వదిలేసి కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు అని తెలిపారు.15 రోజుల తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ అని వారు తెలిపారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా ప్రజలతో ఉన్నాం అని ఆయన అన్నారు.అనంతరం గ్రామంలోని వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో నాయకులు, మండల నాయకులు,మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..!

**మిర్యాలగూడ నవంబర్ 15 (మనం న్యూస్)** : గడచిన పదేళ్లలో సీఎం కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని చూసి మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న తనకు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు కోరారు. బుధవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని కొత్తపేట తండా, దూద్య తండా, తూర్పు తండా, బాలాజీ నగర్, తాళ్ల వీరప్ప గూడెం, గణేష్ పహాడ్ ఇతర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పోడుపట్టాలిచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో గిరిజన కుటుంబాలతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం లోని అన్ని పల్లెలను, తండాలను డెవలప్ మెంట్ చేసిన విషయం బహిరంగ పరుస్తున్న ట్లు చెప్పారు. అభివృద్ధి కొనసాగింపు ఇక్కడి ప్రజలు తనకు



హ్యాట్రిక్ విజయం అందించా లని కోరారు. అదేవిధంగా అడవిదేవులపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాగా ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ టీచర్ రామానుజాచార్యులు సంస్మరణ సభకు హాజరై ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. యువనేత సిద్ధార్థ సమక్షంలో ఈధులగూడకు చెందిన 20 బుడగజంగాల ఫ్యామిలీలు బీఆర్ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, జడ్పిటిసి లలిత హథిరాం, నందకిషోర్, సేవ్య నాయక్, సురేష్, ప్రకాశ్ తదితరులున్నారు.

## బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి..!

**మిర్యాలగూడ నవంబర్ (మనం న్యూస్) :** దేశంలో, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు, రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు పేద వర్గాలకు భరోసాగా నిలిచిన బీజేపీ పార్టీ నుంచి మిర్యాలగూడ అభ్యర్థిగా బరిలో ఉన్న సాధినేని శ్రీనివాసరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శోభ కరంధ్లాజే అన్నారు. బుధవారం ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి రాజీవ్ చౌక్ మీదుగా ఈదులగూడ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం మారు మూల పల్లెలకు విద్యుత్



సదుపాయం కల్పించడంతో పాటు ఇతర స్కీంలను అమలు చేసిందన్నారు. బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్, రేపాల పురుషోత్తం రెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శి లు దొండపాటి వెంకట్ రెడ్డి, చిలుకూరి శ్యామ్, బంటు గిరి, బండారు ప్రసాద్, హనుమంత రెడ్డి, వేణు, సరిత, రమాదేవి ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మిర్యాలగూడ మరో పల్నాడుగా మారుతుంది..!

**-సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**




**మిర్యాలగూడ నవంబర్ 15 (మనం న్యూస్) :**ప్రస్తుతం మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన వ్యక్తి ఎమ్మెల్యే కావటమే లక్ష్యంగా సేవ ముసుగులో ప్రజల ముందుకు వచ్చాడని ఆయనను గెలిపిస్తే మిర్యాలగూడ మరో పల్నాడుగా మారుతుందని సీపీఎం మిర్యాలగూడ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని బాదలాపురం, అవంతీపురం, యాద్గార్ పల్లి, ఉట్లపల్లి, తక్కెళ్లపాడు, తడకమళ్ల, కామేపల్లి గ్రామాల్లో పర్యటించి సుత్తి కొడవలి గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడచిన పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పేద ప్రజల సమస్యలను పెట్టుబడిదారుల దోపిడీలను నిరంతరం ప్రశ్నిస్తూ ప్రజల మధ్య ఉండే సీపీఎం పార్టీ నుంచి ఉన్న తనను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రజలకు సేవ చేసే ఉద్దేశం లేదని కేవలం వ్యాపార ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో మిర్యాలగూడ గడ్డపై ఎర్రజెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు వెంకటేశ్వర్లు, రవి నాయక్, సీతారాములు తదితరులున్నారు.

# మున్సిపల్ కౌన్సిలర్ అనిల్ చేరికతో బీఆర్ఎస్ పార్టీలో జోష్

**– డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**యాదగిరిగుట్ట, నవంబర్ 15 (మనం న్యూస్)** యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన 9వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ దండెబోయన అనిల్ యాదవ్ సిపిఐ పార్టీకి రాజీనామా చేసి నాయకులు, కార్యకర్తలతో టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు మరి ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని రైతులు ప్రజలు రాష్ట్రంలో సుభిక్షంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఇతర పార్టీ నాయకులు ఆకర్షితుల అవుతున్నారని వారు పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అన్నారు. కౌన్సిలర్ దండ బోయిన అనిల్ యాదగిరిగుట్ట కొండ కింద గోపురం నుండి గొంగిడి నిలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దండ బోయిన అనిల్ చేరికతో బీఆర్ఎస్ పార్టీలో జోష్ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డి,యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, వైస్ చైర్మన్ కాటంరాజు, తాళ్లపల్లి నాగరాజు,ఆవుల మమత సాయి, సుధాకర్, అరుణ రాజేష్,మాజీ ఎంపీపీ పల్లెపాటి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, పాపట్ల నరహరి, అంకం నరసింహ, పాండవుల భాస్కర్ల్, సతీష్ బట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

**– బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి**



**బీబీనగర్: నవంబర్15, (మనం న్యూస్) :** భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధిలో ముందుం చుతానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం బీబీనగర్ మండల కేంద్రంతో పాటు రాయరావుపేట, నెమురగొముల, మీదితండా, జమీలాపేట్, జియాపల్లి తదితర గ్రామాల్లో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రావులతో కలిసి నారాయణ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, తొమ్మిదేళ్లలో తెలంగాణను అప్పుల పాలు చేశారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న పైళ్ల శేఖర్ రెడ్డి ఏనాడూ అసెంబ్లీలో భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం మాట్లాలేని చేతకానివాడని విమర్శిం చారు. ఈ సారి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. తను ఎమ్మెల్యే గా ఎన్నికైన 18 నెలలలో మూసి నది ప్రక్షాళన చేసి ఇక్కడి ప్రజల ఆరోగ్యాలను కపాడుతానని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించుటకు భువనగిరి నియోజకవర్గంలో ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల ఉద్యోగాలను కల్పిస్తానని తద్వారా అక్కడ ఇంకా దాదాపు 60 వేల మందికి ఉపాధి దొరుకుతు ందని అన్నారు. అంతేకాకుండా రుద్రెల్లి, సంగెం, ఇంద్రియాల బ్రిడ్జి లను కట్టిస్తాననీ, స్వంత నిధులతో డిగ్రీ కళాశాలను కట్టిస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. తనకు ఒక్క అవకాశం ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపిస్తే భువనగిరి నీ అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సింగ్ రావు, మండల అధ్యక్షులు సురకంటి జంగా రెడ్డి, మాజి అధ్యక్షులు గడ్డం జంగారెడ్డి, ఇంజమూరి ప్రభాకర్, సాయి, వినోద్, రాజేందర్, సుదర్శన్, చంద్రమౌళి, చింటు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ జన్మదిన వేడుకలు



**హుజూర్ నగర్,నవంబర్15,(మనంన్యూస్):** ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో హుజూర్నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల వినయ్ జన్మదిన వేడుకలను ఎంపీ ఉత్తమ్ సమక్షంలో ఘనంగా జరిగాయి .ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కందుల వినయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపులో యువజన కాంగ్రెస్ కీలకమైన పాత్ర పోషించాలన్నారు. యూత్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ మాట్లాడుతూ... ఉత్తమ్ యువతకు స్ఫూర్తిదాయకమైన నాయకుడని వినయ్ కుమార్ తో కలిసి యువజన కాంగ్రెస్ నాయకులు శ్రేణులు ఉత్తమ్ కు భారీ మెజారిటీ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు ఆదేర్ల శ్రీనివాస్ రెడ్డి, సాముల శివారెడ్డి,యరగాని నాగన్న,కోలపూడి యోహాన్, సుంకరి శివరాం,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పీ.ఎం.కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం



**గరిడేపల్లి,నవంబర్15,(మనంన్యూస్)** శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి లో 15వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ కార్యక్రమంలో భాగంగా కె.వి.కె లో గౌరవనీయులు భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమంలో – గడ్డిపల్లి డైరెక్టర్ జి. అమరేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాన్ మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు జార?ండ్ లోని ఖుంటిలోని బిర్సా అగ్రికల్చర్ కాలేజీలో జన జాతీయ గౌరవ దివాస్ (ఆదివాసి ఫ్రైడ్ డే) ని పురస్కరించుకొని కిసాన్ సమ్మాన్ నిధి పథకం యొక్క 15వ విడతను ప్రధానమంత్రి గారు సుమారు 8 కోట్ల మందికి పైగ లబ్ధిదారులకు 18,000 కోట్లు రూపాయలను విడుదల చేశారని తెలిపారు.ఈ పథకం అనేది భూమిని కలిగి ఉన్న రైతులకు మరియు వారి కుటుంబాలకు సంవత్సరానికి రూ. 6,000 వరకు ఆర్థిక సహాయాన్ని అందించేది అన్నారు. తదుపరి భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని కావున వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారు. భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను సబ్సిడీలను అందిస్తుందన్నారు. రైతులు అందరూ కేవలం ఒకే పంట పై ఆధార పడకుండా సమగ్ర వ్యవసాయ విధానం లో భాగంగా వరితో పాటు, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే ఇంచార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ డి.నరేష్ మాట్లాడుతూ కె.వి.కె లో జరిగే వివిధ కార్యక్రమాల గురించి, రైతులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాల గురించి కెవికెలో అందుబాటులో ఉండే వివిధ ఉత్పత్తులైన జీవన ఎరువులు, విత్తనాలు, కూరగాయల నారు, పండ్ల మొక్కలు, వర్మి కంపోస్ట్, అజోల్లా, గురించి తెలియజేశారు. రైతులు హానికరమైన పురుగుమందులు మరియు ఎరువులను వాడకుండా సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా వ్యవసాయం చేయాలని సూచించారు. మోదీ గారి ప్రసంగాన్ని కేవీకే శాస్త్రవేత్తలు తెలుగులోకి అనువదించారు. ఈ కార్యక్రమంలో కే. వి. కే శాస్త్రవేత్తలు ఎ. కిరణ్, ఎన్.సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఎ.నరేష్, ఆఫీస్ సిబ్బంది బి.ఉపేందర్, ఎమ్.సైదులు, బి.రాంరెడ్డి గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీ బి.యస్.సి వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను వంచించిన బీఆర్ఎస్ పార్టీని ఓడించాలి..!

**– కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ నవంబర్ 15 (మనం న్యూస్):** పూర్తిస్థాయి లో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకుండా వ్రాసిన పరీక్షల ఫలితాలపై స్పష్టత ఇవ్వకుండా నిరుద్యోగులను వంచించిన బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం దామరచర్ల మండలంలోని చింత చెట్టు తండా, బంగారి కుంట తండా, ముల్కచర్ల, బాలాజీ తండా, బాలంపల్లి, చిట్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అరకొరగా అమలు చేసిన సంక్షేమ పథకాలలోనూ అర్హులకు మొండి చెయ్యి చూపిందన్నారు. ఏ స్కీంను అమలు చేసిన పారదర్శకత లేకుండా ఏకపక్షంగా వ్యవహరించి ప్రజాస్వామిక ప్రభుత్వాలపై నమ్మకం లేకుండా చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారంటీ స్కీంలను అర్హులైన అందరికీ వర్తింపజేస్తామన్నారు. ప్రజా సేవకుడిగా మీ ముందుకు వచ్చిన తనకు విజయాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా ఆయన సతీమణి బత్తుల మాధవి పట్టణంలోని ఏడుకోట్లతండ, రాజీవ్ నగర్ లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, శ్రీనివాస్, బాలు నాయక్ ఉన్నారు.

# తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే..

**– పైళ్ల శేఖర్ రెడ్డి**



**భువనగిరి, నవంబర్ 15 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి మండలం అనాజ్ పూర్, రెడ్డి నాయక్ తండా, పచ్చర్ల బోడు తండా, ఆకుతోట బావి తాండ, సురేపల్లి, బొల్లెపల్లి, సిరివేణి కుంట, పెంచికల్ పహాడ్, రామచంద్రా పురం, బండ సోమారం, గౌస్ నగర్, తుక్కాపురం గ్రామాలలో భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి పర్యటించి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 కంటే ముందు తెలంగాణలో గిరిజన తండాల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఏ తండాలలో చూసినా చెత్త, మురుగు నీటితో దోమలు పేరుకుపోయి అస్తవ్యస్తంగా ఉండి తండా వాసులు రోగాల బారిన పడేవారన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ తాండలను అన్నింటిని గ్రామ పంచాయతీలు గా మార్చి గిరిజన తాండలను అపురూపంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దే అని, మరల బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటే ఇంకా అభివృద్ధి చేస్తామని, 60 ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు చేసింది శూన్యం అని అన్నారు. ఈనెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ప్రతీ ఒక్కరూ ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనిల్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు



**వలిగొండ, నవంబర్ 15 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఒకసారి ఆశీర్వదించగలరని కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని, ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి పోలేపాక యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, భువనగిరి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇన్చార్జి ఎలిమినేటి సురేష్, మరియు ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి, జింకల మల్లేష్, కనకాచారి ఉపసర్పంచ్ ముత్యాలు, ఎస్సి సెల్ పరశురాం, సాయి, జింకల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర సాయి గౌడ్, గణేష్, మహేష్, శ్రీకర్, మహేష్, కాశీం, జయంత్ కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శాంతి యుతంగా ఎన్నికలు జరుపుకోవాలి:కోదాడ డిఎస్పీ ప్రకాష్



**చింతలపాలెం,నవంబర్15,(మనంన్యూస్)** రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సజావుగా.. ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అయా రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు కోదాడ డిఎస్పీ ప్రకాష్ జాదవ్..సూచించారు. రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా బుధవారం మండల పరిధిలోని తమ్మవరం గ్రామంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనకు, ప్రలోభాలకు గురవ్వకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.... సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటిని ప్రజలు గమనించి సజావుగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని ఆయన కోరారు. కోదాడ రూరల్ సీఐ రామకృష్ణ రెడ్డి,,ఎస్ఐ సైదిరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్తులు హాజరయ్యారు.

## నాంపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్



**మనం న్యూస్ నాంపల్లి** నాంపల్లి మండలంలో బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు బుధవారం ఆ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మెల్లవాయ్ సర్పంచ్ గుండెబోయిన మహిబమ్మా నారాయణ, కేతేపల్లి సర్పంచ్ కోరే హేమలత యాదయ్య, ఉపసర్పంచి వడ్లకొండ మారెమ్మ , వార్డు మెంబర్లు పెరికేటి జగన్, బండ తిమ్మాపురం ఎంపిటిసి అన్నెపాక సరిత కిరణ్, నాంపల్లి మండల కేంద్రం నుండి ముఖ్య కార్యకర్తలు జయ రామ్, కేశవులుతో పాటు150 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజాపూర్ణమ్మతో నాంపల్లిలో టిఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలినట్టు అయింది త్వరలో మరికొందరు నాయకులు కూడా బీఆర్ఎస్ కి రాజీనామా చేయనున్నారు

**బిజెపిలో చేరికలు:** నాంపల్లి మండలం పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నామ నాయక్ తండా ఉపసర్పంచ్ భాస్కర్ నాయక్, వార్డు మెంబర్ బాలు నాయక్, రేఖ్యా తండ ఉపసర్పంచ్ రమావత్ సునీత, వార్డు మెంబర్ రామావత్ సర్దార్, జాన్ తండా ఉపసర్పంచ్ భాస్కర్ రవి, తదితరులు 20 మందికి పైగా చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.

## బిజెపిలో చేరిన పుల్లాయిగూడెం గ్రామ యువకులు



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 15 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని పుల్లాయగూడెం గ్రామానికి చెందిన యువకులు నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులై ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ మరియు అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో గుండు జ్ఞానేశ్వర్, సతీష్, తండ ఉపేందర్, నర్రాముల మహేష్, పోతారబోయిన సూర్య, తండ నవీన్, తండఉదయ్ లు చేరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నర్రాల రామలింగయ్య, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గుర్రం చైతన్య, జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య గౌడ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పిక్క పరశురాములు, చామకూర చిత్రలేఖ, వై అలివేల, బి వరలక్ష్మి, లోడి పుష్ప, డి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా

### - ఆటో డ్రైవర్లకు అండగా ఉంటా: ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు

**హుజూర్‌నగర్, నవంబర్ 15(మనం న్యూస్):** హుజూర్నగర్ పట్టణం ఏఐ ఎఫ్ బి పార్టీ సింహం గుర్తు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు పార్టీ కార్యలయం లో మేళ్లచెరువు మండలానికి చెందిన 50 మంది ఆటో బుధవారం డ్రైవర్లు రఘు సేవలకు అభిమానులుగా మారి స్వచ్ఛందంగా ఎఐఎఫ్ బి పార్టీలో చేరి సింహం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు.. ఈ సందర్భంగా పిల్లుట్లరఘు మాట్లాడుతూ...... ప్రజలు, కార్మిక సంఘాల యూనియన్లు మహిళా సంఘాల, ఆటో యూనియన్లు పార్టీలతో సంబంధం లేకపోయినా సొంతంగా తాను చేసిన సేవలకు స్వచ్ఛందంగా మీకు మేము అండగా ఉంటామంటూ, సింహం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించు కుంటామని అనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో కూడా అనేకమంది డ్రైవర్లకు సొంతంగా



లైసెన్సు యూనిఫాంలు అందించామని అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు అడ్డుకున్నారని,అసలు మనం ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామా? లేక కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల రౌడీల రాజ్యంలో ఉన్నామా అని అనిపించిందని అన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలో ఉన్న స్వార్థపూరిత నాయకులను నియోజకవర్గం నుంచి పంపించడానికి తను సింహం గుర్తుతో వచ్చానని ప్రజలందరూ ఆదరించి ఆశీర్వదించాలని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో తన లాంటి మంచి వ్యక్తిని ప్రజలు కోల్పోతే, తరాలు మారిన యుగం మారిన తన లాంటి వ్యక్తి మన నియోజకవర్గానికి దొరకదని, ప్రజలు కూడా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నో సేవలతో గడిచిన కాలంలో విద్యా,వైద్య, ఆర్థికంగా ఆదుకుంటూ,నిరుద్యోగులకు కోచింగ్లు ఇప్పిస్తూ, దేవాలయాలను పాఠశాలలను పునర్నిర్మానం చేసి అన్నదానాలు నిర్వహించి, తాగునీటి వసతికి అనేక బోర్లని ఏపించి, ఎ కుటుంబంలో ఆపద వచ్చిన నీకు నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చిన వ్యక్తి పిలుట్ల రఘు అని అన్నారు.. తన సేవలు చేస్తుంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేక్షక పాత్ర వహించి, కమిషన్లు,కబ్జాలు చేసి ఇప్పుడు ఎలక్షన్ల వచ్చేసరికి మనం దగ్గరకు వచ్చి మా పార్టీకే ఓటేయండి అని అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.. ఇటువంటి దొంగ నాయకులు నమ్మవద్దని ప్రజలందరూ నియోజకవర్గంలో మార్పును కోరుకొని సింహం గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని పిల్లుట్ల రఘు అన్నారు..ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ బి పార్టీ ఇన్చార్జిలు, సింహం గుర్తు కార్యకర్తలు, రఘు అన్న అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో జోష్ పెంచిన కాంగ్రెస్



**యాదగిరిగుట్ట, నవంబర్ 15 (మనం న్యూస్)** 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నియంత పాలన దొరల పాలన నిరంకుశ పాలన మాకు వద్దు అని ప్రజలు అంటున్నారని, ఆలేరు నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్,మిత్రపక్షం సిపిఐ తో కలసి యాదగిరిగుట్టలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ మిత్రపక్షమైన సిపిఐ బలపరిచిన అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు ఖాయమని అన్నారు. యాదగిరిగుట్ట మెయిన్ రోడ్డు ప్రశాంత్ నగర్ గణేష్ నగర్ బీసీ కాలనీ గాంధీ నగర్ లలో కాంగ్రెస్ మిత్రపక్షం సిపిఐ తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధారపు బిక్షపతి గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్,సుడుగు జీవన్ రెడ్డి, గుండ్లపల్లి భరత్, కాటబత్తిని ఆంజనేయులు, గుండు నరసింహ, బొజ్జ సాంబేష్, పెల్లిమెల్లి వెంకటేష్, ములుగు శ్రీరాములు, శేఖర్,గుడ్ల నరేష్, సలీం, ఎండి సలీం, గ్యాదపాక బాల్ నరసింహ, సిపిఐ నాయకులు జిల్లా జానకి రాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, సిపిఐ మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు ఏఐవైఎఫ్ రాష్ట్ర కోశాధికారి పేరబోయిన మహేందర్ సిపిఐ సీనియర్ నాయకులు పేరబోయిన పెంటయ్య పాల్గొన్నారు.

## వలిగొండలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



**వలిగొండ, నవంబర్ 15 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ఆర్ గ్యారంటీలను అమలు చేస్తుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఎల్లవేళలా ఏ ఆపద వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో స్థానికేతరులకు బుద్ధి చెప్పి స్థానికునికి పట్టం కట్టాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు పబ్బు సురేందర్, కాసుల వెంకన్న బత్తిని సహదేవ్, కుందారపు కొమురయ్య, దండ మల్లికార్జున్, నడిగుటి కిష్టయ్య, పల్లెర్ల రాజు, విష్ణు, కంకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కొరకు మండల యువజన సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర

**వలిగొండ, నవంబర్ 15 (మనం న్యూస్):** భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ వలిగొండ మండల యువజన సంఘం ఆధ్వర్యంలో వలిగొండ త్రిశక్తి ఆలయం నుండి భువనగిరి ఎల్లమ్మ గుడి వరకు బుధవారం పాదయాత్ర ను చేపట్టారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ రైతుబంధు సమితి అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి గెలుపు కోసం మండలంలోని యువకులు పెద్ద ఎత్తున పాదయాత్ర చేపట్టడం ఇక శేఖర్ రెడ్డి గెలుపు తథ్యమని వారన్నారు. ఈ సందర్భంగా త్రిశక్తి ఆలయం నుండి వందలాది మంది కార్యకర్తలతో ప్రారంభమైన పాదయాత్ర బోనాలు, కోలాట ప్రదర్శనతో ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల



వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శులు మావిళ్ళ రత్నయ, ఐటిపాముల రవీంద్ర, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగ రాజ్, నాయకులు ఐటి పాముల సత్యనారాయణ, గంగ దారి రాములు, ఎలిమినేటి జంగారెడ్డి, శ్రీరాముల నాగరాజు, పలుసం రాజు, ఎల్లంకి రాజు, కళ్లెం మారయ్య, కొమురెల్లి సంజీవరెడ్డి, గూడూరు శేఖర్ రెడ్డి, కొమురెల్లి ప్రదీప్ రెడ్డి, మల్లేష్ పబ్బు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపై వినూత ప్రచారం చేస్తున్న యువకుడు



**వలిగొండ, నవంబర్ 15 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ బుధవారం రాత్రి ఓ యువకుడు కాంగ్రెస్ జెండా చేత బట్టి విన్నూత రీతిలో గుర్రంపై ప్రచారాన్ని నిర్వహించారు. వలిగొండ కు చెందిన ఎమ్మె నవీన్ కుమార్ అనిల్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ వీధుల వెంట ప్రచారం చేశారు. నవీన్ కుమార్ వినూత్న తరహాలో గుర్రంపై ప్రచారం చేస్తుండడాన్ని చూసి ప్రజలు ఆసక్తిగా గమనించారు.

## సంక్షేమపాలన కోసం ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించండి



**అడవిదేవులపల్లి, నవంబర్ 15. (మనం న్యూస్)**సమగ్ర అభివృద్ధి, సంక్షేమపాలన కోసం ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మా రెడ్డి (బీఎల్ఆర్) అన్నారు.బుధవారం మండల కేంద్రం లోని మహిషాశురామర్థిని ఆలయంలోపూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించినారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా అడవిదేవులపల్లి మండలంలోని చింత చెట్టు తండా, బంగారి కుంట తండా, ముల్క చెర్ల, బాలాజీ తండా, బాలెంపల్లి, చిట్యాల,కొత్త నదికొండ, జిలకరకుంట తండా, గోన్య తండా అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం,గ్రామాలలో పర్యటించి ఈ నెల 30 వ తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికలో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరినారు.. . గ్రామ గ్రామాన వారికి ఆత్మీయ ఆహ్వానం పలకినారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ , బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పొదిల శ్రీనివాస్ , మండల పార్టీ ప్రెసిడెంట్ బాలు నాయక్,బండి నాగేశ్వరావు, గుండా శ్రీను, అన్నె బోయిన మల్లికార్జున్, పిల్లి చిరంజీవి, నక్క వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.